మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఓయూ జేఏసీ అధ్యక్షులు జోగు నరేందర్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్కరికి కూడా పదవి ఇవ్వలేదని మలక్‌పేటకు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రంగారెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు.

2న మాదిగ విద్యార్థి యువగర్జన సభ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఫిబ్రవరి 2న జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కోరారు. శుక్రవారం ఓయూ దూరవిద్య సెమినార్ హాలులో అజయ్, సురేష్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా పిడమర్తి రవి హాజరై మాట్లాడారు. మాలలను ఎదుర్కొనె సత్తా మందకృష్ణ మాదిగకు లేనందునే వేల గొంతుకలు- లక్ష డప్పుల కార్యక్రమని నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

వేల గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతు

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వచ్చే నెల 7న జరిగే వేల గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఓయూ క్యాంపస్‌లో జరిగిన విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.పల్లెర్ల సుధాకర్ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, డా.పృధ్వీరాజ్ యాదవ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్వామీ వివేకానందకు ఘన నివాళి

లాలాపేట: స్వామి వివేకానందుని బోధనలు అనుసరించాలని లాలాపేట ప్రభుత్వ ప్రాథమిక(మార్కెట్ స్కూల్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో స్వామి వివేకానందుని 162వ జయంతి వేడుకలను నిర్వహించారు. టీచర్లు, విద్యార్థులు వివేకాంద చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో టీచర్లు లావణ్య, వనజ, గీత, మాధవీలత తదితరులున్నారు.

ఆకట్టుకున్న రంగోలీ

రాంగోపాల్‌పేట్: సంక్రాంతి పండుగ సందర్భంగా రెజిమెంటల్‌బజార్‌లోని సెయింట్ ప్యాట్రిక్స్ పాఠశాలలో నిర్వహించిన రంగోలీ పోటీల్లో చిన్నారులు వేసిన రంగోలీలు ఆకట్టుకున్నాయి. విభిన్నమైన రంగులుతో సంక్రాంతి పండుగ సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ముచ్చటగొలిపాయి. ఈ పోటీలను కరస్పాండెంట్ ఫాదర్ డీ రవిశేఖర్, ప్రిన్సిపాల్ ఫాదర్ ఏ ఇలాంగోలు ప్రారంభించారు.

డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా సాయిప్రసాద్ గౌడ్

బౌద్ధనగర్: బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా సాయి ప్రసాద్‌గౌడ్ నూతనంగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నాడు. రాబోయే రోజుల్లో జమిలి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని డివిజన్‌లో ప్రజా సమస్యలపై పోరాడుతానన్నారు. పాదయాత్రల ద్వారా స్థానిక సమస్యలను తెలుసుకొని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

సందడి చేసిన చిన్నారులు

లాలాపేట: హరిదాసులు, డూ డూ బసవన్న గంగిరెద్దులు, భోగిపండ్లు, పంతంగులు సంక్రాతి వేడుకల్లో తార్నాకలోని నారాయణ పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. శుక్రవారం సంక్రాంతి వేడుకలను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసులు, పల్లెటూరి రైతుల వేషధారణలో పాఠశాలకు హాజరై అందరిని ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ పర్వీన్ చిన్నారులైన విద్యార్థులకు తలపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు.

ఓం నమో వేంకటేశాయ..

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినం సందర్భంగా వైష్ణవ ఆలయాలు శుక్రవారం భక్తులతో పోటెత్తాయి. గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత నుంచే ఆలయాల్లో భక్తుల కోలాహలం ప్రారంభమైంది. స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు గంటల కొద్దీ క్యూలో ఓపిగ్గా నిల్చున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే ఆలయ కమిటీ వర్గాలు ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలు, పూలతో ఆలయాలను అందంగా ముస్తాబు చేశారు.


లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో మర్రి శశిధర్‌రెడ్డి


ప్రత్యేక అలంకరణలో పహాడీ హనుమాన్ దేవాలయంలోని పాండురంగ స్వామి


సనత్‌నగర్ సెవన్ టెంపుల్స్ వైకుంఠ ఏకాదశి పూజల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కార్పొరేటర్ కొంతం దీపిక


శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న బీజేపీ యువ నేత మర్రి పురురవరెడ్డి


బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ


గోవిందుడి సేవలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి


శ్రీవారిని దర్శించుకున్న బీజేపీ సీనియర్ నేత లింగంపల్లి నర్సింగరావు


కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..


శ్రీగిరి ప్రసన్న వెంకన్న ఆలయంలో..


సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, శ్రీగిరి ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్


బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి


చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్‌లు


మాజీ కార్పొరేటర్ కోశికే కిరణ్మయి పూజలు


ఎస్పీరోడ్ హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ మహేశ్వరి


పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో మాజీ చైర్మన్ గౌరిశంకర్, ఏసీపీ సుబ్బయ్య


నామాలగుండు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..


స్వామివారి పల్లకీసేవలో మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి దంపతులు


నామాలగుండు కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద దేవత వేషధారణలతో చిన్నారులు


కోలాటం ఆడుతున్న విద్యార్థినులు


ప్రత్యేక పూజలు చేస్తున్న నాగులూరి సాయిబాబా

అనువాదంతో ఉద్యోగ అవకాశాలు

ఉస్మానియా యూనివర్సిటీ: అనువాదంతో వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా రాష్ట్ర ప్రభుత్వ హిందీ విభాగం, వివేకానంద, సీతాఫల్‌మండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన అంతర్జాతీయ హిందీ అనువాద సదస్సు శుక్రవారం ముగిసింది. అనువాద సాహిత్యంలోని విభిన్న కోణాల గురించిన అంశాలను సదస్సులో చర్చించారు. దేశ, విదేశాల నుంచి సదస్సుకు హాజరైన ప్రతినిధులు పరిశోధన పత్రాలను సమర్పించగా వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ముగింపు కార్యక్రమానికి ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఓయూ వీసీ ప్రొ.కుమార్ పాల్గొన్నారు. ప్రొ.మాయవతి, డా.రామచంద్రం, డా.అనుపమ, డా.సంగీత వ్యాస్, డా.సుధా పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చిలకలగూడ : సీతాఫల్‌మండి డివిజన్ శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కేఎం క్లినిక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కేఎం క్లినిక్ నిర్వాహకుడు, వాస్కులర్ సర్జన్ డాక్టర్ అజయ్ బీ మోసూర్, డాక్టర్ కేఎల్ జానకి వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి పునరంకితం : రామకృష్ణ

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు (సీఎన్ఎం) రామకృష్ణ అన్నారు. 2022 నవంబర్ నుంచి సీఎన్ఎంగా కొనసాగుతున్న ఆయన పదవీ కాలం వచ్చే నెల 10వ తేదీతో ముగియనుండగా, కేంద్రం ఇటీవల ఏడాది పాటు పొడగిస్తూ అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ వ్యాప్తంగా వివిధ కాలనీలు, బస్తీ సంక్షేమ సంఘాలు, బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ ప్రజల సహకారంతోనే తాను అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని అన్నారు. రామకష్ణను కలిసిన వారిలో బీఎన్ శ్రీనివాస్, అశోక్, రాజమల్లేష్, అజయ్ గౌడ్, కిరణ్ కుమార్, విజయ్, నాగభూషణం రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.


రామకృష్ణను సత్కరిస్తున్న బీజేపీ నేతలు, కార్యకర్తలు

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



సనత్‌నగర్: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య విద్యార్థులకు సూచించారు. బేగంపేట ఓల్డ్ పాటిగడ్డలోని బండిమెట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించారు. అలాగే సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లోనే ట్యాక్స్ అసెస్‌మెంట్

కంటోన్మెంట్: కంటోన్మెంట్ అందించే పౌరసేవలను దశలవారీగా ఆన్‌లైన్‌లో అందుబటులోకి తెస్తున్నామని కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. ఆస్తుల అసెస్‌మెంట్‌ను సైతం ఆన్‌లైన్ ద్వారానే చేయించుకునేందుకు వీలుగా నూతనంగా 'ట్యాక్స్ అసెస్‌మెంట్ మాడ్యూల్'ను రూపొందించామన్నారు. శుక్రవారం ఈ మ్యాడ్యుల్‌ను సీఈఓ లాంఛనంగా ప్రారంభించారు. దీంతోపాటు ఆధునీకరించిన కంటోన్మెంట్ బోర్డు ట్యాక్స్ విభాగం కార్యాలయాన్ని జాయింట్ సీఈఓ పల్లవి విజయ్ వన్సీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఈ -ఛావనీ పోర్టర్ అందుబాటులోకి వచ్చాక కంటోన్మెంట్ పౌరసేవలను ఒక్కొక్కటిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెస్తున్నామన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్‌లైసెన్సు,



వాటర్ కనెక్షన్, ట్యాంక్ బుకింగ్, భవన నిర్మాణ దరఖాస్తులు, ప్రాపర్టీ మ్యూటేషన్ తదితర ఎన్నో సేవలకు ఇప్పటికే ఆన్‌లైన్ సదుపాయం కల్పించామన్నారు. తాజాగా ట్యాక్స్ అసెస్‌మెంట్‌కు ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్నామన్నారు. మాజీ డిప్యూటీ సీఈఓ విజయ్ కుమార్ బాలన్ నాయర్, ఆఫీస్ సూపరింటెండెంట్ యానీ, చీఫ్ అకౌంటెంట్ వెకంట రమణ రావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అడ్డగుట్ట: డివిజన్‌లో కాషాయ జెండాను ఎగురవేసే విధంగా కార్యకర్తలతో మమేకమై ముందుకు సాగుతానని బిజేపీ డివిజన్ నూతన అధ్యక్షురాలు గాజుల సౌందర్య అన్నారు. అడ్డగుట్ట డివిజన్ బిజేపీ అధ్యక్షురాలిగా వెంకటన్‌నగర్‌కు చెందిన గాజుల సౌందర్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. డివిజన్‌లోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తూ డివిజన్ అభివృద్ధికై శ్రమిస్తానన్నారు.

వ్యక్తి అదృశ్యం

సనత్‌నగర్: ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు.బేగంపేట పోలీసులు తెలిపిన మేరకు.. రసూల్‌పురా కృష్ణానగర్ కట్టకు చెందిన బెహ్రోసాయికిరణ్ (29) ఈ నెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మొబైల్ షాపులో చోరీ

రాంగోపాల్‌పేట్: ఓ మొబైల్ షాపు పై కప్పు రేకులను తొలగించి రూ.45వేల నగదు, సెల్‌ఫోన్లను దొంగలు దోచుకెళ్లారు.ఈ ఘటన మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. 31 బస్టాప్ ప్రాంతంలో ఉత్తమ్ అనే వ్యక్తి మొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి షాపును మూసివేసి ఇంటికి వెళ్లగా అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత ఓ దొంగ షాపు పైకప్పుపైకి చేరుకుని రేకులను తొలగించి షాపులోకి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్‌లో ఉండే రూ.45 వేలతో పాటు రిపేరి కోసం కస్టమర్లకు చెందిన 3 మొబైల్ ఫోన్లు, కొన్ని మొబైల్ ఫోన్ యాక్ససరీస్ దొంగిలించుకుని వెళ్లిపోయాడు. సీసీ కెమెరాలను ఆపివేసి చోరీ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ర్యాప్తు చేపట్టారు.

ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల హవా

అమీర్‌పేట: ఐఎస్‌టీఎస్‌వో ఒలింపియాడ్ లెవెల్-1లో శ్రీ చైతన్య పాఠశాల అమీర్‌పేట్-1 బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విభాగాల వారీగా ఎంటీఎస్‌వో పరీక్షలో 89 మంది, ఈటీఎస్‌వో-61, ఏటీఎస్‌వో-46, ఎస్‌టీఎస్‌వో-58, జీటీఎస్‌వో పరీక్షలో 41 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్, డీన్ శ్రీకాంత్ గౌడ్, సి-ఇంచార్జి కల్యాణి, ఒలింపియాడ్ ఇంచార్జి పద్మజ ఈ సందర్భంగా అభినందించారు. మొత్తం 295 మంది విద్యార్థులు ఐఎస్‌టీఎస్‌వో లెవెల్-2కి ఎంపిక అయ్యారు.



ముగిసిన ఎమ్మెల్యే అయ్యప్ప దీక్ష



కంటోన్మెంట్: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అయ్యప్ప మండల దీక్ష విజయవంతంగా ముగిసింది. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష చేసిన ఎమ్మెల్యే శుక్రవారం శబరిమలలో ఇరుముడిని స్వామి వారికి సమర్పించి దీక్షను పరిపూర్ణం చేసుకున్నారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు..



సనత్‌నగర్: హిందూ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు సందర్శకులను కట్టిపడేస్తోంది. వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ శ్యాంసుందర్‌గౌడ్, ప్రిన్సిపాల్ రాధికతో పాటు పలువురు ఉపాధ్యాయురాలు తిలకించారు.

ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవరచుకోవాలి

అమీర్‌పేట్: ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎస్ఆర్ నగర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటస్వేర స్వామి ఆలయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ చైర్మన్ బొడ్డు కుమార్, ఈఓ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్, నర్సింహ్మా గిరి యాదవ్, తదితరులు ఉన్నారు.

వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

చిలకలగూడ : నామాలగుండు కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి వేడుకలకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ హాజరయ్యారు. పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఉత్తరద్వారం నుంచి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ రావు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

విజేతలకు బహుమతుల ప్రదానం

సనత్‌నగర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (బీఎస్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నేత, వెల్లాల రామ్మోహన్ ఆధ్వర్యంలో సనత్‌నగర్ డివిజన్‌లోని వివిధ బస్తీల్లో ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. సనత్‌నగర్ స్వామి టాకీస్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలైన మహిళలకు చీరలు పంపిణీ చేశారు.


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు